


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 223, పేజీలు - 08

సోమవారం, జనవరి 26, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# కాలి బూడిదయ్యారు!

- నాంపల్లిలో ఘోర అగ్నిప్రమాదం
- ఐదుగురు సజీవ దహనం, కాపాడబోయి ఇద్దరు బలి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా
- ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లోని నాంపల్లిలో శనివారం సంభవించిన భారీ అగ్నిప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. మంటల్లో చిక్కుకుని కాలిపోయి ముగ్గురు చనిపోగా, ఆ చిన్నారుల్ని రక్షించేందుకు వెళ్లిన ఇద్దరు కూడా ప్రాణాలు కోల్పోయారు. అబిడ్స్ నుండి నాంపల్లి స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న 'బచాస్ ఫర్నిచర్ క్యాస్టిల్' షోరూమ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు, ఒక మహిళతో సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్లాస్టిక్, కెమికల్స్ దహనమవ్వడంతో వెలువడిన దట్టమైన విషపూరిత పొగ కారణంగా ఊపిరి ఆడక వారు అక్కడిక్కడే కన్నుమూశారు. ఈ నాలుగు అంతస్తుల భవనంలోని మొదటి సెల్లార్‌లో షోరూమ్ కార్మికుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. శనివారం (జనవరి 24న) మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.లోపల ఉన్న ఫైబర్, లెదర్, పాలిష్ కెమికల్స్ కారణంగా మంటలు నిమిషాల వ్యవధిలో బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయి. ఈ సమయంలో సెల్లార్‌లో ఉన్న వాచ్‌మెన్ బేబీ (43), కార్మికుడు యాదయ్య కుమారులు అఖిల్ (12), ప్రణీత్ (9) మంటల మధ్య చిక్కుకుపోయారు.



2లో..

## 2026 లో తొలి 'మన్ కీ బాత్'

- అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2026 సంవత్సరంలో తొలి "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఈరోజు (జనవరి 25) మన్‌కీ బాత్‌లో భాగంగా ప్రధాని మోదీ పలు అంశాలను ప్రస్తావిస్తూ దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఇది 2026 సంవత్సరంలో తొలి "మన్ కీ బాత్" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జనవరి 26న యావత్ భారతావని గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆ రోజున మన దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. జనవరి 26న మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించే అవకాశాన్ని కల్పిస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గురించి మన్‌కీ బాత్ లో మోదీ ప్రస్తావించారు. అనంతపురం

2లో..

## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

**హరీశ్ రావు సంచలన ఆరోపణలు**

- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు.జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే

2లో..

## నాందేడ్ గురుద్వారాలో పవన్ కళ్యాణ్

- చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో డిప్యూటీ సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు

2లో..

## ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర


- ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రాభివృద్ధిలో పార్లమెంట్ సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు, ప్రాజెక్టులు సాధించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై గట్టిగా గళం విప్పాలని, తమ నియోజకవర్గాల అభివృద్ధి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ (టీడీపీపీ) సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై ఎంపీలకు చంద్రబాబు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### అమరావతికి రాజముద్ర.. ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి

2లో..



## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్

- మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో కవిత నాయకత్వంలో జాగృతి సైతం ఎన్నికల బరిలో దిగేలా నిర్ణయం తీసుకుంది. పార్టీ గుర్తు ఖరారు చేసింది. కాగా, ఇప్పుడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కవిత ఇచ్చిన ఓపెన్ ఆఫర్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది. జాగృతి సంస్థ రాజకీయంగా ఎంట్రీ ఇస్తోంది.

2లో..

## రాజ్యాంగమే మనకు మార్గదర్శి

- జాతినుద్దేశించి రాష్ట్రపతి ముర్ము కీలక ప్రసంగం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు

2లో..

## సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్

- టీవీకే పార్టీ ఎన్నికల గుర్తు 'విజిల్' ఆవిష్కరణ



**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నై సమీపంలోని

2లో..

## 2028 ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే అధికారం

- కష్టపడిన ప్రతీ ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్న మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే శాసనసభ ఎన్నికల్లోనూ అధికారం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా చేపట్టిన అభివృద్ధి, అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద విశ్వసనీయతను పెంపొందించిందని మంత్రి పేర్కొన్నారు. జరిగిన అభివృద్ధిని అమలుజరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకపోయేందుకు కాంగ్రెస్ పార్టీ లీడర్, క్యాడర్ కృషి చేసేందుకు ముందుకు రావాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలి

రానున్న పురపాలక

2లో..

## పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

- 45 మందిని పద్మశ్రీ

2లో..






# కాలి బూడిదయ్యారు!

### కాపాడేందుకు వెళ్లి ఇద్దరు సజీవదహనం..

చిన్నారుల ఆర్తనాదాలు విన్న షోరూమ్ ఉద్యోగి మహ్మద్ ఇంతియాజ్ (27), ఆటో డ్రైవర్ హబీబ్ (40) ఏమాత్రం ఆలోచించకుండా వారిని రక్షించేందుకు సెల్లార్‌లోకి కెళ్లారు. కానీ, లోపల ఆక్సిజన్ అందకపోవడం, దట్టమైన పొగ అలుముకోవడంతో వారు కూడా బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయారు. అగ్నిమాపక సిబ్బంది 8 ఫైర్ ఇంజిన్లతో దాదాపు 10 గంటల పాటు శ్రమించినప్పటికీ, లోపలికి వెళ్లే మార్గం ఇరుకుగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడానికి వీలు కాలేదు. ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు గోడలకు డ్రిల్లింగ్ చేసి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా, ఫైర్ రోబోలను కూడా రంగంలోకి దించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్, మేయర్ విజయలక్ష్మి, కలెక్టర్ హరిచందన స్వయంగా రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. ప్రమాదానికి కొద్దిసేపటి ముందే పనుల నిమిత్తం బయటకు వెళ్లిన యాదయ్య, లక్ష్మి దంపతులు.. తిరిగి వచ్చేసరికి తమ పిల్లలు విగతజీవులుగా పడి ఉండటంతో వారి రోదనలు చూపరులను సైతం కంటతడి పెట్టించాయి.

### మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్?గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.

### తీవ్రంగా శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది..

ఈ భారీ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో పాటు కోట్ల రూపాయల విలువైన ఫర్నీచర్, ముడి సరుకులు అగ్నికి ఆహుతయ్యాయి. ఫర్నీచర్ దుకాణం కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. మరోవైపు బిల్డింగ్ ఉన్నది ఇరుకైన వీధిలో ఉండటంతో భారీ క్రేన్లు, ఫైర్ ఇంజన్లు లోపలికి వెళ్లేందుకు వీలులేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం తలెత్తింది. ఫైర్ సిబ్బంది పైపులను సుదూరం నుంచి లాగి మంటలను ఆర్పివేసేందుకు గంటలపాటు తీవ్రంగా శ్రమించారు. నేడు రెండో రోజు సైతం సెల్లార్ నుంచి రంధ్రం పెట్టి లోపలికి వెళ్లి అక్కడ చిక్కుకున్న వారిని రక్షించేందుకు డీఆర్ఎఫ్ బృందాలు, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. పోలీసులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాంపల్లిలో అగ్నిప్రమాదం సంభవించిన స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. జన సంచారం, జనాలు ఎక్కువగా ఉండే భవనాల్లో సరైన అగ్నిమాపక భద్రతా చర్యలు లేకపోవడం, కేవలం ఒకే ఎంట్రీ– ఎగ్జిట్ పాయింట్ ఉండటం ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణాలుగా అధికారులు పేర్కొన్నారు. వెలికితీసిన మృతదేహాలను పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# 2026లో తొలి 'మన్ కీ బాత్'

తీవ్రమైన కరువుతో ఇబ్బంది పడుతోందని, అక్కడ నేల కారణంగా, నదుల ప్రవాహం లేని కారణంగా నీటి కొరతకు దారితీసిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానికులు జలాశయాలను పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టారు. ఏపీ ప్రభుత్వ మద్దతుతో, "అనంత నీరు రక్షణ ప్రాజెక్ట్" ప్రారంభించారు. ఈ ప్రయత్నం ఫలితంగా 10 కి పైగా జలాశయాలను పునరుద్ధరించారు. 7,000కి పైగా చెట్లు నాటారని మోదీ పేర్కొన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటుంటారని.. అయితే జిల్లా ప్రజలు ఎంతగానో శ్రమించి జలాశయాలను పునరుద్ధరించేకోవడం ఇతర ప్రాంతాలకు నిదర్శనమని ప్రశంసించారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనవరి 25 కూడా చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ లాంటివారు. ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం లేదా నగరం వారిని అభినందించడానికి ఐక్యంగా ఉండాలి. యువ ఓటర్లను ప్రోత్సహించి ఓటు వేసేలా చేయడం ద్వారా అవగాహన పెరుగుతుంది. కనుక 18 ఏళ్లు నిండిన తర్వాత యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

### తంసా నది గురించి ప్రధాని మోదీ ఏమన్నారు

నదుల గురించి మోదీ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని అజమ్‌గఢ్ గుండా ప్రవహించే తంసా నదికి ప్రజలు కొత్త జీవితాన్ని ఇచ్చారని అన్నారు. అయోధ్యలో ఉద్భవించి గంగానదిలో కలిసే ఈ నది ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజల జీవనానికి కేంద్రబిందువుగా ఉండేది. అయితే, కాలుష్యం నది ప్రవాహానికి అంతరాయం కలిగించింది. స్థానికులు తంసా నదిని పునరుద్ధరించడానికి ప్రచారాన్ని ప్రారంభించారు. నదిని శుభ్రం చేయడం, దాని ఒడ్డున ఫలాలను ఇచ్చే చెట్లను నాటుతున్నారు. స్థానిక ప్రజలు ఈ పనిలో పాల్గొని నది కోసం శ్రమించి పనిని విజయవంతం చేస్తున్నారని మోదీ కొనియాడారు.

### ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్

ప్రపంచంలో భారతదేశం నేడు మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని ప్రధాని మోదీ అన్నారు. స్టార్టప్ ఇండియా యొక్క ఈ అద్భుతమైన ప్రయాణంలో హీరోలు మన యువ స్నేహితులు. వారి కంఫర్ట్ జోన్ల నుండి బయటపడటం ద్వారా వారు చేసిన ఆవిష్కరణలు చరిత్రలో నమోదు అవుతున్నాయి. ఏఐ, స్పేస్, న్యూక్లియర్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ, మీరు దానిని పేరు పెట్టండి, మరియు ఆ రంగంలో పనిచేసే భారతీయ స్టార్టప్‌ను మీరు కనుగొంటారు.

# ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర

కేంద్రంలోని మంత్రులు, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధికి వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలని అన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న కలెక్టర్ల సదస్సులో ఎంపీలందరూ వర్చువల్‌గా పాల్గొని రాష్ట్రంలోని క్షేత్రస్థాయి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం కోసం నియమించిన ఎంపీలు, ఆయా శాఖలకు సంబంధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చంద్రబాబు తెలిపారు.

### వివాదాలు వద్దు.. నీళ్లే ముఖ్యం

నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పొరుగు రాష్ట్రాలతో వివాదాలు వద్దని, మనకు కావాల్సింది నీళ్లు మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తాజా అంచనాలను కేంద్రానికి సమర్పించామని, ప్రాజెక్టు నిర్మాణం, పునరావాస కార్యక్రమాల కోసం కేంద్రం నుంచి ఇంకా రూ.12,000 కోట్లు రావాల్సి ఉందని సమావేశంలో ప్రస్తావించారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు అంశం పార్లమెంటులో ప్రస్తావనకు వస్తే, రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంజీరాకు నీటిని తరలించినప్పుడు ఏపీ అభ్యంతరం చెప్పలేదని, అలాంటిది నల్లమల సాగర్‌కు తెలంగాణ అభ్యంతరం చెప్పడం సరికాదనే విషయాన్ని కేంద్రానికి స్పష్టంగా వివరించాలని ఎంపీలకు సూచించారు.

### నిధుల సమీకరణే లక్ష్యం

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ సాధించేలా కృషి చేయాలని చంద్రబాబు కోరారు. రైల్వే శాఖ వద్ద భారీగా నిధులు అందుబాటులో ఉన్నాయని, ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో అవకాశాలను గుర్తించి, నిధులు సాధించాలని చెప్పారు.

పీపీపీ పద్ధతిలో ఆసుపత్రుల నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో కానీ, బయట కానీ కూటమి లక్ష్యాలకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించవద్దని గట్టిగా హెచ్చరించారు.

### జాతీయ అంశాలపైనా గళం విప్పండి

రాష్ట్ర అంశాలతో పాటు జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టడంలో చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఎంపీలు తమ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని, ఇది రాష్ట్రానికి ఉన్న సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తోందని ఎంపీలకు వివరించారు.

# నాందేడ్ గురుద్వారాలో పవన్ కళ్యాణ్

గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కళ్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కళ్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కళ్యాణ్, ఫడ్నవీస్?లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కళ్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్?స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

# 2028 ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే అధికారం

సంఘం ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. పురపాలక సంఘం ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు గాను లోకసభ నియోజకవర్గాల వారిగా మంత్రులను ఇన్?చార్జిలుగా నియమించిన విషయం విదితమే. ఆ క్రమంలో భాగంగ నిజామాబాద్ లోకసభ నియోజకవర్గానికి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నిజామాబాద్ కార్పొరేషన్,బోధన్, ఆర్మూర్,భీంగల్,మెట్పల్లి,కోరుట్ల పురపాలక సంఘం పరిధీలలో నిర్వహించిన పార్టీ సమన్వయ సమావేశాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ప్రతీ పురపాలక సంఘం మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ కార్యకర్తల శ్రమతోనే ప్రభుత్వం ఏర్పాటు

పురపాలక ఎన్నికల్లో పార్టీ నిర్వహిస్తున్న సర్వేల ఆధారంగా టికెట్లు ఖరారు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సర్వేతో పాటు విధేయత,చిత్తశుద్ధి, క్రమశిక్షణల ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక ఉంటుందని మంత్రి తెలిపారు. అదే సమయంలో అవకాశం రాని వారికి ప్రత్యమ్నాయ అవకాశాలు కల్పిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పార్టీ కోసం శ్రమించే ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటామని ఆయన చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే అది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతోటే అని ఆయన అన్నారు. పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జరుగుతున్న అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చెసి పట్టణ ప్రాంతాలలో మెరుగైన అభివృద్ధి జరుపుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

### ఉచితంగా సన్నబియ్యం అందించింది కాంగ్రెస్

'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట జరుగుతున్న అభివృద్ధి అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెడితే పురపాలక సంఘం ఎన్నికల్లో విజయదుందుభి మోగిస్తాం'అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు. అర్హులైన నిరుపేదలకు యావత్ భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా నాణ్యమైన సన్నబియ్యం ఉచితంగా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు ఆ బియ్యం వినియోగించేందుకు ప్రజలు ఇష్ట పడక పోగా వాటిని అమ్ముకునే వారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించుకోక పోగా పక్కదారి పట్టి అనేక అక్రమాలు జరిగేవని చెప్పుకొచ్చారు.అటువంటి అవకతవకలకు చెక్ పెట్టడంతో పాటు రాష్ట్రంలోని 85% ప్రజలకు 13,600 కోట్ల వ్యయంతో ఉచితంగా సన్నబియ్యం అందించిన విప్లవాత్మక నిర్ణయం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఒక్క నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోనే 18000 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

### ప్రజల దగ్గరకు పోతే అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదే

'నిరుపేదల కడుపు నింపేందుకు ఉద్దేశించబడిన నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ఉచితంగా అందిస్తున్న అంశం తనకెంతో తృప్తి నిచ్చింది.నిరుపేదల కళ్ళలో వెలుగులు నింపాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పం'అని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచితంగా ఆర్.టి.సి బస్సులో ప్రయాణ సౌకర్యం,పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడం,సన్నబియ్యం పంపిణీ అందులో భాగమేనని మంత్రి తెలిపారు. అన్నింటికీ మించి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు తెల్లరేషన్ కార్డుల మంజూరు చేసిన ఘనత ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిదేనని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయక పోగా ఉన్న కార్డులలో కొత్త సభ్యుల చేర్పులకు కుడా అవకాశం ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు.ఇటువంటి అంశాలతో ప్రజల దగ్గరకు పోతే అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదే నన్న వాస్తవాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్మరించరాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.

# పక్షవాతానికి గురైన భార్య..

## చికిత్స కోసం 300 కిలోమీటర్లు రిక్షా తొక్కిన వృద్ధుడు



భువనేశ్వర్: భార్యకు పక్షవాతం రావడంతో వృద్ధుడైన భర్త తల్లడిల్లిపోయాడు. మెరుగైన చికిత్స కోసం 300 కిలోమీటర్లు రిక్షా తొక్కాడు. అక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి భార్యను తీసుకెళ్లి రెండు నెలల పాటు చికిత్స అందించాడు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వృద్ధ దంపతులైన 75 ఏళ్ల బాబు లోహర్, 70 ఏళ్ల జ్యోతి, సంబల్‌పూర్‌లోని మోడిపాడలో నివసిస్తున్నారు. అయితే జ్యోతికి పక్షవాతం వచ్చింది. సంబల్‌పూర్‌లోని ఆసుపత్రిలో చూపించారు. ఆమెకు ప్రత్యేక చికిత్స అవసరమని డాక్టర్లు తెలిపారు. కటక్‌లోని ఎస్సీబీ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని సూచించారు.కాగా, 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రైవేట్ అంబులెన్స్‌లో భార్యను తీసుకెళ్లే స్తోమత బాబు లోహర్‌కు లేదు. అయినప్పటికీ భార్యకు అక్కడ చికిత్స అందించాలని ఆ వృద్ధుడు భావించాడు. మూడు చక్రాల బల్ల రిక్షాపై పరుపు వేశాడు. దానిపై భార్య జ్యోతిని ఉంచి సంబల్‌పూర్ నుంచి కటక్ బయలుదేరాడు. మరోవైపు వయస్సు, తన శక్తిని లెక్కచేయని బాబు లోహర్ తొమ్మిది రోజుల పాటు ఆ రిక్షా తొక్కాడు. రాత్రి వేళ రోడ్డు పక్కన ఉండే షాపుల వద్ద వారు విశ్రాంతి తీసుకున్నారు. చివరకు కటక్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ జ్యోతి రెండు నెలల పాటు చికిత్స పొందింది. పక్షవాతం నుంచి కోలుకున్నది.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ సమయంలో కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ లో చేరనుందనే ప్రచారం పైన తీవ్రం గా స్పందించారు. తాను కాంగ్రెస్ లో ఎందుకు చేరుతానని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. మహేష్ గౌడ్ తన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని, మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్ ఇచ్చారు.

### టార్గెట్ హరీష్

కాగా, మరోసారి హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సృజన్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇప్పించింది ఆయన పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావునే కారణమని చెప్పారు. అదే సమయంలో సృజన్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా అంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమేనని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారని అంటే కేసీఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు బాధ అంతా కమీషన్ల కోసమే అని కవిత ఆరోపించారు.

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి

కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది. గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

# సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్

మహాబలీపురంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు. రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా?" అని ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. "2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు కావు, అదొక ప్రజాస్వామ్య యుద్ధం. ఈ యుద్ధానికి మీరే నాయకులు, మీరే కమాండర్లు" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. సినిమా కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని విజయ్ ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం ఇటీవల టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

# పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు మొత్తం 131 మందిని ఎంపిక చేసింది. ఐదుగురికి పద్మ విభూషణ్ , 13 మంది పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. వీరిలో 19 మంది మహిళలు, ఆరుగురు విదేశీయులు, 16 మందికి మరణానంతరం అవార్డులు వచ్చాయి. ఇక, కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ (రాజకీయం), బాలీవుడ్ దివంగత నటుడు ధర్మేంద్ర (కళా రంగం), కేటీ థామస్ (కేరళ–ప్రజా సంబంధాలు), నారాయణన్ (రచయిత–కేరళ), ఎన్–రాజమ్ (కళ–ఉత్తర్ ప్రదేశ్)లకు పద్మవిభూషణ్ వరించింది.మలయాళ నటుడు మమ్ముట్టి, ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, ఝార్ఖండ్ మాజీ సీఎం శిబు సోరెన్ (మరణానంతరం), అద్నాన్ పియూష్ పాండే (మరణానంతరం), కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్, సింగర్ అల్కా యాజ్ఞిక్, మాజీ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్, వివాదాస్పద మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ, ప్రముఖ కేరళ సామాజిక నేత, ఎస్ఎన్డీపీ యోగం సుప్రీం వెల్లపల్లి నటేషన్, బీజేపీ మాజీ ఎంపీ వీకే మల్హోత్రాలను పద్మభూషణ్‌లకు ఎంపికి చేసింది. క్రికెటర్ రోహిత్ శర్మ, హర్మాన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ వరించింది.

అవార్డు విజేతల్లో మారుమూల, వెనుకబడిన ప్రాంతాలు సహా వివిధ ప్రాంతాలకు చెందినవారు. దశాబ్దాలుగా అట్టడుగు స్థాయిలో పనిచేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనోపాధి కల్పన, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వం, సాంప్రదాయ కళలు, వారసత్వ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలు అందించారు. అనేక మంది అణగారిన వర్గాలకు చెందినవారు కూడా ఉన్నారు. అర్థవంతమైన సామాజిక ప్రభావాన్ని చూపిన వ్యక్తులను గుర్తించడానికి ఈ అవార్డులు తోడ్పడతాయి.పద్మ అవార్డులను అందుకోనున్న వారిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 11 మంది ఉన్నారు. మామిడి రామారెడ్డి (పాడి, పశు సంవర్ధక విభాగంలో సేవలు), కళా విభాగంలో టాలీవుడ్ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, తెలంగాణకు చెందిన దీపికా రెడ్డి, సాహిత్యంలో వెంపటి కుటుంబశాస్త్రి (ఏపీ), విజయ్ ఆనంద్ రెడ్డి, గడ్డిమానుగు చంద్రమౌళి (తెలంగాణ), సంగీత కళాకారుడు, గతేడాది కన్నుమూసిన టీటీడీ మాజీ విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్?కు మరణానంతరం పద్మశ్రీ దక్కింది.యూజీసీ మాజీ ఛైర్మన్, నల్లగొండ జిల్లాకు చెందిన మామిడాల జగదీష్ కుమార్ (ఢిల్లీ), సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్?? (తమిళనాడు)ను జన్యసంబంధిత పరిశోధనలకు గానూ పద్మశ్రీ అవార్డులు వరించాయి. అంకె గౌడ (సాహిత్యం– కర్ణాటక), భగవాన్ దాస్ రాయికర్ (మధ్యప్రదేశ్), ఆర్మిడ్ ఫెర్నాండేజ్ (మహారాష్ట్ర), శ్యామ్ సుందర్, చిరంజిలాల్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), రఘుపతి సింగ్, బ్రిజ్‌లాల్ భట్ (జమ్మూ కశ్మీర్), రామచంద్ర, సీమాంచల్ పాత్రో, తేచీ గుబిన్, కేమ్ రాజ్ సుందర్, ఇంద్రజీత్ సింగ్, ఆర్. క్రిష్ణన్, షఫీ షౌక్, పున్?మూర్తి కాటేసన్, పంజివేల్, కల్లాష్ చంద్ర, భగవాన్ దాస్ రాయికర్, ఎస్. జే. సుశీలమ్మ, భికల్యా లడక్యా ధిండా, బుధ్రి తాటి (ఛత్తీస్‌గఢ్), చరన్ హెమాంబ్రమ్, ధర్మిక్లాల్ ఛునియలాల్ పాండ్య, గఫ్రుద్దీన్ మేవాత్ జోగి, హల్యా వార్, కైలాష్ చంద్ర పంత్, ఖేమ్ రాజ్ సుందర్యాల్, కొల్లక్కైల్ దేవకి అమ్మ, మహేంద్ర కుమార్ మిశ్రా, మిర్ హజ్‌బాయ్ కసంభాయ్, మోహన్ నగర్, నరేశ్ చంద్ర దేవ్ వర్మ, నిలేష్ వినోద్?చంద్ర మాండ్లేవాలా, నూరుద్దీన్ అహ్మద్, ఒథువర్ తిరుత్తణి స్వామినాథన్, పద్మ గుర్మీత్, పోఖిలా లేక్తిపీ, రఘువీర్ తుకారామ్ ఖేడ్కర్ (మహారాష్ట్ర), రాజసత్పతి కలియప్ప గౌండర్, రామచంద్ర గోడ్బోల్–సునీత్ గోడ్బోల్, సంగ్‌యుసంగ్ ఎస్ పొంగేనేర్, షఫీ షౌక్, శ్రీరంగ దేవబ లాడ్, సురేశ్ హనంగ్‌వడి, తాగా రామ్ భీమ్, తైచీ గుబిన్, తిరువరూర్ భక్తవత్సలం, విశ్వ బంధు, యుమ్నామ్ జత్రా సింగ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకుల కసరత్తు

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాదు లోని వంశీ ఇంటర్నేషనల్ లో కాంగ్రెస్ భారీ సమీక్ష సమావేశం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు సమీక్ష నిర్వహించారు."సర్వేలో ముందున్న వారికే టికెట్లు" అనే నినాదంతో అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు,మైనారిటీల మద్దతుతో క్లీన్ స్వీప్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజల్లో చెప్పుకొని సులువుగా గెలవచ్చు అభ్యర్థుల ఎన్నిక సర్వే ప్రకారమే జరుగుతుంది టికెట్లు ఆశించేవారు వార్డులోనే ఉండి ప్రచారం చేసుకోవాలి. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని, గత పార్లమెంట్ ఎన్నికల ఉత్సాహాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలి. గత పదేళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండు ఏళ్లల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలెక్కించిందని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలు మరియు బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటుందని, మున్సిపల్ ఎన్నికల్లో వీరందరి మద్దతుతో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూసర్వే ఆధారంగానే టికెట్ల కేటాయింపు గ్రూపు రాజకీయాలకు తావులేదు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ హోదాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.టికెట్లు ఆశించే వారు తమ వార్డుల్లో పట్టు సాధించాలి. ప్రతి వార్డులో శాస్త్రీయంగా సర్వే నిర్వహిస్తాం. ప్రజల్లో ఎవరికైతే ఆదరణ ఉంటుందో, ఎవరి గెలుపు గుర్రాలుగా కనిపిస్తారో వారికే టికెట్లు దక్కుతాయి. సిఫార్సులకు తావులేదు.ప్రభుత్వ సంక్షేమం ఆరు గ్యారెంటీల అమలు, ప్రజా పాలనపై ప్రజల్లో ఉన్న సానుకూలతను ఓట్లుగా మలచుకోవాలి. మున్సిపాలిటీల్లో పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాం.ఎన్నికల నాటికి నిజామాబాద్ ముఖచిత్రం మారబోతోంది. కార్యకర్తలు ఐక్యంగా ఉండి బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి. టిపిసిసి అధ్యక్షుడు
-మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ
-"నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా

**ఎగరాలి - క్రమశిక్షణే ముఖ్యం"**

బిజెపి అభివృద్ధిని పక్కన పెట్టి కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుంది,
మతం గుండెల్లో ఉండాలి భక్తి గుడిలో ఉండాలి అభివృద్ధితో పోటీ పడాలి తప్ప కులాల పేరు మీద మతాల పేరు మీద కాదు.కార్యకర్తలే పార్టీకి ప్రాణం పదవుల కోసం పాకులాడకుండా పార్టీని గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలి.ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం, ఇప్పుడు ఇందిరమ్మ మున్సిపాలిటీలను నిర్మించుకోవాలి.వార్డుల వారీగా ఇంచార్జిలను నియమిస్తాం. అభ్యర్థుల ఎంపికలో బీసీలకు, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తాం.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి. నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ద్వారా జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం



చేస్తామని ప్రకటించారు. సుదర్శన్ రెడ్డి (ప్రభుత్వసలహాదారుడబోధన్ఎమ్మెల్యే) మాట్లాడుతూ "ఐక్యతతోనే విజయం సాధ్యం", జిల్లాలోని నాయకులందరూ విభేదాలు పక్కన పెట్టి ఒకే తాటిపైకి రావాలి. మున్సిపల్ ఎన్నికలు మన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ప్రతి కార్యకర్త సోషల్ మీడియా ద్వారా మరియు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరించాలి. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందనే నమ్మకం నాకుంది" అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు తహెర్బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి,నుడా చైర్మన్ కేశ వేణు జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూర్‌లో జోరుగా సమ్మక్క తులాభారాలు



తాండూర్ : సమ్మక్క సారలమ్మ జాతర ను పురస్కరించుకుని మండలంలో ప్రజలు వివిధ రకాల మొక్కులను చెల్లించుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని భక్తులు కిరాణా దుకాణాల వద్దకు వెళ్లి బంగారం (బెల్లం) తులాభారాలను నిర్వహిస్తూ బంగారాన్ని ప్రసాదంగా ప్రజలకు పంచుతున్నారు.సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లేందుకు సిద్ధమైన ప్రజలు సాంప్రదాయంలో భాగంగా స్థానిక వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి ఆలయాలను దర్శించడానికి తరలివెళ్తున్నారు. పుణ్య క్షేత్రాల దర్శనం అనంతరం మేడారం వెళ్లేందుకు వివిధ రకాల వాహనాలను ముందుగానే బుక్ చేసుకున్నారు. కొందరు ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లేందుకు రిజర్వేషన్లు చేయించుకున్నారు.

## ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి సర్పంచ్, వార్డు మెంబర్లు



ఝురాసంగం: ప్రజల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం ఝురాసంగం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామ సర్పంచ్ షాహదా బీ, ఉపసర్పంచ్ సుజాతతోపాటు వార్డు మెంబర్లు మొగలమ్మ, నాగలక్ష్మి, మలన్ బీ, గొల్ల యాదయ్య, బాబు మియా, సంజీవ్ కుమార్, పాషా, గోరేమియా షకీల్, బస్వరాజ్, కిష్టప్పలు ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, నరసింహ గౌడ్, తుమ్మన్పల్లి సర్పంచ్ సోహిల్, మాజీ సర్పంచులు బస్వరాజ్ పటేల్, ప్రభు పటేల్, నాయకులు సత్యం ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్, ఉమేష్ పాటిల్, నజీమ్ పటేల్, మస్తాన్, ధనరాజ్, సామెల్, బక్కప్ప, నర్సింలు, గొల్ల అంజయ్య, బీరప్ప రమేశ్, మోసిన్, గోపాల్, సురప్ప, బాబు రావు, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య.. రాత్రి నిద్రిస్తుండగా పెట్రోల్ పోసి సజీవ దహనం



ఆందోళనలతో హింసాత్మకంగా మారిన బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. హిందువులపై దాడి చేయడం, హత్య చేయడం వంటి ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో హిందువును హత్య చేశారు. 23 ఏళ్ల చంచల్ చంద్ర భౌమిక్ అనే యువకుడిని సజీవ దహనం చేసి చంపేశారు. ఈ ఘటన బంగ్లాదేశ్, నార్సింగ్ది జిల్లాలోని మసీద్ మార్కెట్ ఏరియాలో శుక్రవారం రాత్రి జరిగింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చంచల్ చంద్ర.. కుమిల్లా జిల్లా, లక్ష్మీపూర్ అనే గ్రామంలోని ఒక గ్యారేజ్?లో కొన్నేళ్లుగా పని చేస్తున్నాడు. అక్కడే షట్టర్ మూసి శుక్రవారం రాత్రి నిద్రపోయాడు. అతడు గ్యారేజ్?లో నిద్రిస్తుండగా.. కొందరు దుండగులు బయటి నుంచి పెట్రోల్ పోసి నిప్పంటించారు. క్షణాల్లోనే మంటలు లోపలిదాకా వ్యాపించాయి. దీంతో చంచల్ చంద్ర లోపలే అగ్నికి ఆహుతి అయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు. దాదాపు అరగంటపాటు శ్రమించి, మంటల్ని ఆర్పేశారు. అనంతరం చంచల్ చంద్ర మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనపై బాధితుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన హత్య అని ఆరోపించారు. నిందితుల్ని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. మరోవైపు అక్కడ హిందువులకు భద్రత లేకపోవడంపై హిందువులు సహా, మైనారిటీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఓటు హక్కు వజ్రాయుధంతో సమానం

**- ఆర్డీవో దేవుజ**

జహీరాబాద్ : ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని జహీరాబాద్ ఆర్డీవో దేవుజ, మున్సిపల్ కమిషనర్ జే తురంలు అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు హక్కు వజ్రాయుధంతో సమానం అన్నారు. ప్రభుత్వాలు, పాలకులను మార్పు చేసే శక్తి ఓటుకుంది. అటువంటి విలువైన ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అర్హులైన వారంతా ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తుచేసుకుంటూ ఏటా జనవరి 25న ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేయడం, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, పలు శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదం.. నీటికుంటలో పడి ముగ్గురు బాలికలు మృతి



నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదం నెలకొంది. ఉర్కొండ మండలం ముచ్చర్లపల్లి శివారులోని పొలంలో గల నీటి గుంటలో పడి ముగ్గురు బాలికలు మృతిచెందారు. మృతులను సిరి (13), స్నేహ (13), శ్రీమన్య(11)గా గుర్తించారు. చిన్నారులు ముచ్చర్లపల్లిలో ఉండే నానమ్మను చూసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తాండూర్‌లో ఉల్లాసంగా వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్



తాండూర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు వినూత్న ఆలోచనతో పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. దాదాపుగా 20ఏళ్ల క్రితం వరకు క్రికెట్ ఆడిన మండలంలోని క్రీడాకారులందరూ కలిసి వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పేరుతో పోటీలు నిర్వహించారు. 40 ఏళ్లు దాటిన ఆటగాళ్లు సుమారు 60 మంది 4 జట్లుగా విడిపోయి పోటీ పడ్డారు. సోమవారం ఫైనల్ పోరు నిర్వహించనున్నారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ పోటీలను ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తున్నారు. మండలంలోని పలువురు సీనియర్ క్రికెట్ అభిమానుల ఆలోచనతో పూర్వ క్రికెట్ ఆటగాళ్లను కలిపేలా టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న అప్పటి ఆటగాళ్లు వచ్చి పోటీల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు .

## బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ పిల్లర్ నుంచి పడిన మెటల్ ప్లేట్.. వ్యక్తి, కుమార్తె నుజ్జై మృతి




అహ్మదాబాద్: బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ స్థలంలో నిర్మిస్తున్న వంతెన పిల్లర్ పైనుంచి భారీ మెటల్ ప్లేట్ ఊడి పడింది. అక్కడ ఉన్న ఒక వ్యక్తి, అతడి కుమార్తె దాని కింద నలిగి నుజ్జై మరణించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా తపతి నదిపై బ్రిడ్జి నిర్మిస్తున్నారు.కాగా, శనివారం సాయంత్రం కథోర్ గ్రామంలో నిర్మిస్తున్న పిల్లర్ పైనుంచి భారీ మెటల్ ప్లేట్ ఊడి పడింది. నదిలో చేపలు పడుతున్న 35 ఏళ్ల మొహసిన్ ఇక్బాల్ షేక్, అతడి తొమ్మిదేళ్ల కుమార్తె హుమా మొహసిన్ షేక్‌పై అది పడింది. భారీ మెటల్ ప్లేట్ చాలా బరువు ఉండటంతో వారిద్దరూ దాని కింద నలిగి నుజ్జై మరణించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. భారీ యంత్రాలతో ఆ మెటల్ ప్లేట్‌ను పక్కకు తొలగించారు. దాని కింద నలిగి మరణించిన తండ్రి, కుమార్తె మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిర్లక్ష్యం రుజువైతే, బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

## నాగోబాను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ఇంద్రవెల్లి : ఆదివాసీల ఆరాధ్యదైవం నాగోబా జాతర కు భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నాగోబా ఆలయం జనసంద్రమైంది. బారులు తీరి నాగోబా దర్శనం తీసుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నాగోబాను దర్శించుకున్నారు. అనంతరం మెస్రం వంశీయులు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్, శంకర్, ప్రవీణ్, లక్ష్మీ నారాయణ, డీఎస్డీవో సునీత, డీటీ డబ్ల్యూ అంబాజీ, ఎస్‌డబ్ల్యూవోలు నర్సింగ్, నారాయణ రెడ్డి, కేస్లాపూర్ సర్పంచ్ మెస్రం తుకారాం, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావు, మెస్రం వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి వెళ్లి బంగారం, డబ్బు చోరీ చేసిన ముంబై పోలీసులు.. నలుగురు అరెస్ట్




చోరీల్ని అడ్డుకోవాల్సిన పోలీసులే దొంగతనానికి పాల్పడ్డ ఘటన మహారాష్ట్రలోని ముంబైలో జరిగింది. చోరీకి పాల్పడ్డ నలుగురు పోలీసుల్ని తాజాగా అరెస్టు చేశారు. ముంబైలోని పలు ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు అక్రమంగా ఉంటున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో గత నెలలో ముంబైలోని యాంటీ టెర్రరిజం సెల్ విభాగం, ఆర్సీఎఫ్ పోలీస్ స్టేషన్‌లో పని చేసే పోలీసులు కొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు.అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయుల ఇండ్లలోకి వెళ్లి మరీ సోదాలు చేశారు. ఈ క్రమంలో నలుగురు పోలీసులు ఒక మహిళ ఇంట్లోని బంగారం, డబ్బును తీసుకెళ్లారు. దీనిపై ఒక సోషల్ యాక్టివిస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అంతర్గత విచారణ చేశారు. ఈ విచారణలో పోలీసులు నేరానికి పాల్పడ్డట్లు రుజువైంది. దీంతో చోరీకి పాల్పడ్డ పోలీసులపై చర్యలు తీసుకున్నారు. ఒక అసిస్టెంట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు, ముగ్గురు కానిస్టేబుళ్లను అరెస్టు చేశారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారి ఒకరు స్పందించారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోందని, అనంతరం నిందితులపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. అరెస్టైన పోలీసులు ఇంకా కస్టడీలోనే ఉన్నట్లు చెప్పారు. చట్టానికంటే ఎవరూ ఎక్కువ కాదని అన్నారు. అయితే, ఈ అంశంపై పోలీసు ఉన్నతాధికారుల ఎవరూ అధికారికంగా స్పందించడం లేదు.

## టీటీడీ జేఈవోగా డాక్టర్ ఏ.శరత్ బాధ్యతలు స్వీకరణ



తిరుమల : టీటీడీ నూతన జేఈవో (విద్య మరియు వైద్య) గా నియమితులైన డాక్టర్ ఏ.శరత్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సెల్ ఏఈవో సుశీల, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జేఈవో తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ నూతన జేఈవో ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## తడగొండ గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలెండర్లు ఆవిష్కరణ - పంపిణీ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) మాజీ రాజ్యసభ సభ్యులు,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేతగా తన సేవలను మరోసారి చాటారు. ఆయన స్వయంగా కెమెరాలో బంధించిన పక్షుల చిత్రాలతో రూపొందించిన నూతన క్యాలెండర్లను ఆదివారం చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలోని హమాలీ సంఘం అధ్యక్షులు కోరేపు మల్లయ్యతో పాటు ఆవిష్కరించి, సంఘ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు బుర్ర రాజు, మండల పద్మశాలి యువజన సంఘ అధ్యక్షులు వేముల సత్యనారాయణ, బీఆర్?ఎస్ నాయకులు,కార్యకర్తలు, అలాగే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేలా ఈ క్యాలెండర్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి అని పలువురు అభిప్రాయపడ్డారు.

## దేశ భవిష్యత్తు-ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అమూల్యమైంది

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) దేశ భవిష్యత్తు,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఓటు ఎంతో అమూల్యమైనదని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన యువతీ యువకులందరూ తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా, గణతంత్ర వ్యవస్థను బలోపేతం చేసే ఒక పవిత్రమైన పౌర బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ల్యాగల దేవయ్య మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కొయ్యగుట్ట జాతర కోలాహలం.. వైభవంగా మల్లన్న కల్యాణం



మెదక్ రూరల్ : మెదక్ మండలంలోని మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్టపై కొలువుదీరిన మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మల్లన్నస్వామి జాతర ఆలయ పూజారి మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్లన్న స్వామికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు, గంగా, యమునా, సరస్వతీ పుణ్యనదీజలాలతో ఏకాదశ రుద్రభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మల్లన్న స్వామి కల్యాణాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఓడి బియ్యం సమర్పించారు. సాయంత్రం బండ్ల ఊరేగింపు, ఒగ్గు కళాకారుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో వివిధ జిల్లాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున మల్లికార్జున స్వామి ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## వ్యక్తిపై చిరుత దాడి.. దానిని ఎలా చంపాడంటే

భువనేశ్వర్: ఒక వ్యక్తి, పెంపుడు కుక్కపై చిరుత దాడి చేసింది. ఈ నేపథ్యంలో అతడు దానితో పోరాడాడు. కత్తితో పొడిచి చిరుతను చంపాడు. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒడిశాలోని కటక్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నర్సింగ్‌పూర్ వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని గ్రామంలో ఒక ఫామ్‌హౌస్ ఉన్నది. శుక్రవారం రాత్రి ఒక చిరుత అందులోకి ప్రవేశించింది.కాగా, ఫామ్‌హౌస్‌లోని పెంపుడు కుక్క చిరుతను చూసి మొరిగింది. దానితో అది తలపడింది. యజమాని సుభ్రాంశు భోల్ కుమారుడు కుక్క అరుపులకు అలెర్ట్ అయ్యాడు. దానిని కాపాడేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఆ వ్యక్తిపై చిరుత దాడి చేసింది. దానితో పోరాడిన అతడు కత్తితో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ చిరుత మరణించింది. మరోవైపు చిరుత దాడిలో గాయపడిన ఆ వ్యక్తి అక్కడున్న గదిలో దాకున్నాడు. తన తండ్రికి ఫోన్ చేశాడు. ఫార్మ్‌హౌస్ వద్దకు రావాలని, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని చెప్పాడు. తొలుత అతడికి ప్రాథమిక వైద్యం అందించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం కటక్ ఆసుపత్రికి తరలించారు.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరణించిన చిరుతను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ సంఘటనపై సంయుక్త కమిటీతో దర్యాప్తు చేస్తామని అధికారులు వెల్లడించారు.

# మరో స్వాతంత్ర పోరాటం, బ్రిటిష్ తరహాలో ఆర్మీ పాలన: గీతారెడ్డి

- ఆరో రోజు రిలే నిరాహారదీక్ష శిబిరానికి ప్రముఖుల తాకిడి
- కంటోన్మెంట్ విలీన పోరాటం మరో స్వాతంత్ర పోరాటం లాంటిదే
- రిలే నిరహార దీక్షలో మాజీ మంత్రి గీతారెడ్డి
- మాజీ మంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్సీ దయాకర్,గద్దర్ వెన్నెల ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి సంఘీభావం
- రోజు రోజుకి ఉధృతంగా మారుతున్న విలీనం అంశం, ప్రజలు సైతం మేర్జ్ వైపే మొగ్గు






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీనం ప్రక్రియ రోజు రోజుకు చాపకింద నీరులా విస్తరిస్తోందని చెప్పకనే చెబుతున్నాయి దీక్ష వేదిక వద్ద సమావేశం.గడిచిన ఐదు రోజుల క్రితం పరిస్థితి ఒకల ఉండేది,ప్రస్తుతం ఏ నోట విన్నా ఇదే మాట విలీనం పై చర్చ! కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సుమారు "283"కాలనీ,యాభైకి పైగా బస్తీలు ఉన్నప్పటికీ పరిపాలన మాత్రం పెద్ద గొప్పగా నిర్వర్తించట్లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇదే జిహెచ్ఎంసి పరిధిలో ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని,ఎంత పెద్ద సమస్యలు తలెత్తినా డివిజన్ కార్పొరేటర్ నుంచి మొదలు కొని ఎమ్మెల్యే స్థాయి వరకు ఇట్టే పారద్రోలుతారు.ఇక్కడికి అక్కడికి తేడా ఇంతఉంటుంది.గడిచిన డెబ్భై ఏళ్ల నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రెండువ తరగతి ప్రజలు వలెజీవిస్తున్నారు.సికింద్రాబాద్కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు ఏ రోజు "విలీనం" వైపు అడుగులు వేయకపోవడమే తప్పు మీద తప్పు జరిగింది.కానీ ఇప్పుడు స్థానికంగా ప్రధాన సమస్య ప్రజలను పట్టి పీడిస్తున్న "మేర్జ్"అంశం.ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన భుజాలపై వేసుకుని "రిలే నిరాహారదీక్ష చేపట్టారు.అలాగే హైదరాబాద్ మహానగరంలో నగరం నడిబొడ్డున ఉన్న "సికింద్రాబాద్ కంటోన్మెంట్" ఉందన్నారు.మిగిత ప్రాంతంలు అభివృద్ధి చెందుతుంటే కేవలం సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాత్రం కాలం చెల్లిన చట్టాలతో ప్రజలను నానారకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న బోర్డు అధికారులు.దాంట్లో జిహెచ్ఎంసి కన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో రిజిస్ట్రేషన్ ఫీజు మూడున్నర శాతం ఎక్కువ,ఇంటి పన్ను కూడా నలభై శాతం ఎక్కువే!ఇల చెప్పుకుంటూ పోతే అన్ని ఎక్కువే.బతకలేక బతుకు ఈడుస్తున్న బక్కచిక్కిన సామాన్యుల ఆవేదన అంత ఇంత కాదు.సికింద్రాబాద్ లో ఏ సమస్య తలెత్తినా పుణ, ఢిల్లీ కి మూడి ఉంటుంది.ఎందుకంటే వారి ప్రధాన కార్యాలయం హస్తినాలో మకాం వేసింది.అక్కడి నుంచి పెద్దలు స్థానిక కంటోన్మెంట్ నిచక్కపెడుతారు.

### "రిలే నిరాహారదీక్ష"కు పెద్దల

సంఘీభావం:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి గీతారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరానికి చేరుకుని ఆయనకు సంఘీభావం తెలిపారు.




అలాగే ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా, నామినేటెడ్ వ్యవస్థతో కంటోన్మెంట్ ప్రాంతాన్ని నయా రాచరిక పాలన సాగిస్తున్న కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా కంటోన్మెంట్ బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గత 5 రోజులుగా చేస్తున్న రిలే నిరహార దీక్ష ఆదివారం 6 వ రోజున కొనసాగింది.ఈ దీక్షకు మాజీ మంత్రి గీతా రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్,టిపిసిసి మీడియా, కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా దీక్షా శిబిరానికి తరలి వచ్చిసంఘీభావాన్ని తెలియజేశారు.దీక్షకు సంఘీభావం తెలిపిన అనంతరం నాయకులు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీన పోరాటం మరో స్వతంత్ర పోరాటం లాంటిదేన్నారు.కంటోన్మెంట్ కి రావాల్సిన సర్వీస్ చార్జీలు రూపంలో 1200 కోట్ల రూపాయల కేంద్రం నుండి రావాల్సి ఉన్నా ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.మన డబ్బులతో మనపై నామినేటెడ్ వ్యవస్థ ద్వారా రాచరిక పెత్తనం చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మనకు అక్కర్లేదు ఆమె పిలుపునిచ్చారు.కంటోన్మెంట్ ప్రజల ఓట్లతో ఎంపి గా గెలిచిన ఈటెల రాజేందర్ స్థానిక ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బోర్డు విలీనానికి సహకరించాలి గీతారెడ్డి కోరారు.ఎమ్మెల్సీ అద్దెంకి దయాకర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనైనా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాల్సిందే అన్నారు.గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు కొరుతున్న "మేర్జ్"విషయాన్ని విస్మరించి కాలం చెల్లిన చట్టాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్న ఎనిమిది వార్డులను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అప్పుడే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ప్రజలను పూర్తి స్థాయిలో ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచు నేత సంకీ రవింధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ యాదవ్, బద్రియాదవ్, నాగినేని సరిత, జగ్గం మహేష్, బల్వంత్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, రవి,

# వేములవాడ టౌన్ ఎస్ఐ బుర్ర ఎల్లయ్య గౌడ్‌కు ఇండియన్ పోలీస్ మెడల్

- కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు....సేవా ప్రస్థానానికి పురస్కారం
- ఖాకీకి కీర్తి తెచ్చిన ఎల్లయ్య గౌడ్ - నాలుగు దశాబ్దాల సేవలకు జాతీయ గౌరవం
- తెలంగాణ రాష్ట్ర మాజీ ఫైనాన్స్ చైర్మన్, మాజీ మంత్రి,ఎల్లయ్య గౌడ్ తోడల్లుడు
- రాజేశం గౌడ్ హర్షం - అభినందనలు



వేములవాడ / జగిత్యాల (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బుర్ర ఎల్లయ్య గౌడ్ కు ఆయన చేసిన విశిష్ట సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించింది. ఈ గౌరవం పోలీస్ శాఖకు మాత్రమే కాకుండా గౌడ జాతికీ గర్వకారణంగా నిలిచిందని మాజీ మంత్రి, ఎస్సై ఎల్లయ్య గౌడ్ తోడల్లుడు రాజేశం గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరిన బుర్ర ఎల్లయ్య గౌడ్, 1991లో హెడ్ కానిస్టేబుల్, 2001లో ఏఎస్ఐ, 2013లో ఎస్ఐగా పదోన్నతి పొంది, సుమారు నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలు అందించారు. తీవ్రవాదుల ఏరివేత, నేరాల నియంత్రణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. తన సేవాకాలంలో ఇండియన్ పోలీస్ మెడల్, మహోన్నత సేవా పథకం, మెరిటేరియస్ ప్రశంసా పత్రాలు, 150కు పైగా క్యాచ్ రివార్డులు, 40 జీఎస్సీలు పొందడం విశేషం. 1992లో ఒక కీలక ఆపరేషన్‌కు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడిన ఘటనలో ఆయన తీవ్ర పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఆ ఘటనలో ముగ్గురు పోలీసులు ప్రాణాలతో బయటపడగా, ఒక కానిస్టేబుల్ ప్రాణత్యాగం చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ విధి పట్ల ఆయన చూపిన ధైర్యసాహసాలు అప్పట్లోనే పోలీస్ శాఖలో ప్రశంసలు పొందాయన్నారు. విధులకే పరిమితం కాకుండా పేద ప్రజలకు



అండగా నిలుస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందారు. "పోలీస్ అంటే భయం కాదు – భరోసా" అనే భావనకు ఆయన జీవితం ఉదాహరణగా నిలిచారని కొనియాడారు. ఈ ఏడాది జూన్ 26న రిటైర్మెంట్కు సిద్ధమవుతున్న తరుణంలో ఇంతటి జాతీయ స్థాయి గౌరవం లభించడం ఆయన సేవా ప్రస్థానానికి మకుటంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఐ బుర్ర ఎల్లయ్య గౌడ్ కు ఇండియన్ పోలీస్ మెడల్ లభించడంపై మాజీ మంత్రి, ఎల్లయ్య గౌడ్ తోడల్లుడు రాజేశం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల పాటు నిజాయితీగా పోలీస్ శాఖకు సేవలందించి ఈ స్థాయి గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొంటూ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బుచ్చి రాముడు గౌడ్, నాగయ్య గౌడ్, రాజమౌళి గౌడ్, తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు, రిటైర్డ్ అదనపు ఎస్పీ తాళ్లపల్లి సుదర్శన్ గౌడ్, అడిషనల్ ఎస్పీ విద్యాసాగర్ గౌడ్, డీఎస్పీలు మహేష్ గౌడ్, నాగేందర్ గౌడ్, లక్ష్మణ్ బాబు, సీఐలు చంద్రశేఖర్ గౌడ్, ముత్తి లింగయ్య, మల్లయ్యతో పాటు పలువురు పోలీస్ అధికారులు, ఆత్మీయులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణలో ఓటు కీలకం

**- యువత ఓటరుగా నమోదు కావాలి**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణం పోసేది ఓటేనని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ప్రతి ఓటరుకి ఉందని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నేత అనుముల భాస్కర్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, దానిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే గొప్ప పౌర బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా అర్హత కలిగిన యువత తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రిడ్జి పనులకు భూమి పూజ

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఇందూరు నగరంలోని సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో సుమారు రూ.4 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 9-10 సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించగలిగామని తెలిపారు. ఈ నిధులతో బ్రిడ్జి పనులకు మోక్షం లభించిందని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అమ్మ వెంచర్, రింగ్ రోడ్ ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, అలాగే భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధికి కూడా అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. ఇందూరు అర్బన్ నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున చేపడుతున్న అభివృద్ధి పనులు కేవలం ఆరంభమేనని, రానున్న రోజుల్లో మరింత పెద్ద స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల్లో ఎక్కడా ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్‌లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు వెంటనే మంజూరు చేసి పనులు నిరాటంకంగా సాగేలా సహకరించాలని డిమాండ్ చేశారు.ఇందూరు అర్బన్‌ను అభివృద్ధిలో ముందంజలో నిలిపే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు ,బీజేపీ నాయకులు, ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలి

**జాతీయ ఓటరు దినోత్సవంలో వక్తల పిలుపు**

**ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని హితవు**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ఓటర్లు తప్పక వినియోగించుకోవాలని వక్తలు సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశం వినిపించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా - మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలుజరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహించాలని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జాతి, కుల, మత, లింగ, వర్ణ భేదాలు, బడుగు, బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును




ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు.

కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 9.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని




ఆవిష్కరించనున్నారు. రిపబ్లిక్ డే వేడుకకు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇటీవలే అధికారులతో నిర్వహించిన సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులతో ఐ.డీ.ఓ.సీలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

# చుక్కాపూర్ జ్యోతిష్య వైద్య విజ్ఞాన సేవాశ్రమంలో ప్రతినిధుల సదస్సు

**ఆయుర్వేద, జ్యోతిష్య సమ్మేళనంతో సరికొత్త వైద్య విజ్ఞానానికి శ్రీకారం**

చుక్కాపూర్ (తలకొండపల్లి), జనవరి 25న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోని జ్యోతిష్య వైద్య విజ్ఞాన సేవాశ్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు మరియు ప్రముఖులతో అర్థవంతమైన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. జ్యోతిష్య శాస్త్రాన్ని మరియు ఆయుర్వేద వైద్య శాస్త్రాన్ని మేళవించి, ఒక వినూత్నమైన 'వైద్య విజ్ఞానాన్ని' సరికొత్త పంథాలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది.ప్రకృతి ఒడిలో సంపూర్ణ ఆరోగ్య నిలయంసుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో, ప్రకృతి రమణీయతతో విరాజిల్లుతున్న ఈ ఆశ్రమంలో విశిష్టమైన పంచ పల్లవేశ్వర స్వామి ఆలయం ఉంది. ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో అద్భుతమైన 'నక్షత్ర వనం' కూడా ఉండటం విశేషం. రాబోయే రోజుల్లో ఈ ఆశ్రమాన్ని ఆధ్యాత్మిక నిలయంగానే కాకుండా, ఒక పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.వెయ్యి ఔషధ మొక్కల నాటడమే లక్ష్యం - సింహాచలం లక్ష్మణస్వామి ప్రముఖ పరంపర వైద్యులు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆశ్రమ ప్రాంగణంలో 1000కి పైగా ఔషధ మొక్కలను నాటేందుకు సమగ్ర నివేదికను సమర్పించారు.నక్షత్ర వనంతో పాటు, రాశి వనం, వీలైతే పాద వనం కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు.కోకాపేట్ నుంచి విచ్చేసిన అనిత ప్రసంగం - ప్రత్యేక ఆకర్షణఈ కార్యక్రమానికి కోకాపేట్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ఎన్. అనిత ప్రసంగం ఆహూతులను ఆకట్టుకుంది. వివిధ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యాదానం చేస్తున్న అనిత, ఆశ్రమ అభివృద్ధి పట్ల ఆసక్తిని కనబరిచారు. ప్రకృతి ఒడిలో వెలుస్తున్న ఈ వనం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, వనమూలికల సంరక్షణకు మరియు ఆశ్రమ సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ





సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మద్దతుకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 30 ఎకరాల ఈ ఆశ్రమం త్వరలోనే సంపూర్ణ



ఆరోగ్య నిలయంగా, ఆధ్యాత్మిక మరియు పరిశోధనా కేంద్రంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పాల్గొన్న ప్రముఖులు - భవిష్యత్ ప్రణాళికఆశ్రమ చైర్మన్ ఎం.వి. శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంప్రీత్ సుదీర్ఘమైన ఉపన్యాసంతో భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. విక్రమ్ రెడ్డి, కె. లక్ష్మారెడ్డి, విజేందర్ రెడ్డి, అనంతలక్ష్మి రఘురామాచార్య, సోమనాథ్ శాస్త్రి, డాక్టర్ లలిత, మహేష్, జగన్మోహన్ రాజు, హెర్బల్ గార్డెన్ రిటైర్డ్ ఆఫీసర్ రఫీయుద్దీన్, పి. నరేందర్ రెడ్డి, కె.వి. నరసింహ, ఏడవ మాధవ రెడ్డి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానంరాబోయే మహా శివరాత్రి ఉత్సవాలను ఈ ఆశ్రమంలో అత్యంత కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు చైర్మన్ ఎం.వి. శర్మ ప్రకటించారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. పూర్వీకులు అందించిన ఈ వైద్య విజ్ఞానాన్ని కాపాడుకోవడానికి ఎవరైనా ముందుకు వచ్చి సహకరించవచ్చని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే బరిలో 29వ డివిజన్ లో పోటీ చేస్తున్న చదలవాడ సూరి

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి 29వ డివిజన్ లోని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని... గత పాలకులు చేసిందేమి లేదని, మీకు న్యాయం చేయాలనీ, మీకు అందరికి అందుబాటులో ఉంటానని చదలవాడ సూరి విజ్ఞప్తి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న 29వ డివిజన్ ప్రతి ఒక పార్టీ నుంచి ఒక అభ్యర్థి నిలబడతారు. అందులో గతంలో పోటీ చేసినటువంటి మాజీ కౌన్సిలర్స్ కూడా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. గతంలో మాజీ కౌన్సిలర్స్ ప్రజలను ఎంత పీడించుకొని తిన్నారనేది అందరికీ తెలిసిన విషయమేనన్న ఆయన కొత్త మీటర్ పెట్టాలంటే 20 వేలు, ఇంటి నెంబర్ కావాలంటే 50 వేల నుంచి లక్ష, కులం సర్టిఫికెట్ కావాలన్నా ఆఖరికి ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా 2000 నుంచి 5000 వరకు వసూళ్లు చేశారని ఆరోపించారు. గతంలో వార్డు గా ఉన్న నేటి 29వ డివిజన్ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్న ప్రజా ప్రతినిధులు ఎవరు అయితే మనకి న్యాయం చేస్తారనుకుంటే వారికే ఓటు వేయాలన్నారు. ఎవరైతే న్యాయం చేస్తారో, ఎవరైతే డబ్బులు అడగకుండా మనకు పని చేస్తారో అలోచించి మీ అమూల్యమైన ఓటుని సరైన వ్యక్తికి వేయాలని 29వ డివిజన్ ప్రజలందరికి చదలవాడ సూరి ధన్యవాదాలు తెలిపారు.



# గణతంత్ర దినోత్సవం - తొలిసారి జాతీయ జెండా అవిష్కరించనున్న నూతన సర్పంచులు

**- భారమైన బాధ్యత - గర్వంతో నిండిన క్షణం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన నూతన సర్పంచులు, నేడు భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ తమ గ్రామాల్లో తొలిసారిగా సర్పంచ్ హోదాలో జాతీయ జెండాను అవిష్కరించనున్నారు.ఈ సందర్భం నూతన సర్పంచులకు కేవలం ఒక అధికారిక కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రజాసేవకు అంకితమైన తమ జీవితంలో చిరస్మరణీయ ఘట్టంగా మారనుంది. గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి న్యాయం చేయాలనే బాధ్యత భావం, దేశ జెండాను అవిష్కరించే వేళ వారి మనసులను ఆవరిస్తోంది.దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలిచే త్రివర్ణ పతాకాన్ని తమ స్వహస్తాల మీదుగా ఎగరవేయడం గర్వకారణమని, ఇదే సమయంలో గ్రామ అభివృద్ధికి, సంక్షేమానికి తాము బాధ్యతగా నిలవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందని పలువురు నూతన సర్పంచులు భావిస్తున్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ, గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలనే సంకల్పంతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి సర్పంచులు సిద్ధమవుతున్నారు. ఈ రోజు వారి పాలనా ప్రయాణానికి ఒక శుభారంభంగా నిలవనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

# సింగరేణి అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణచేయాలి

**2014 నుండి నేటి వరకు సమగ్ర విచారణ జరగాలి**

**మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు, కర్నాటక నేషనల్ కో-ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం సింగరేణి సంస్థలో భారీ స్థాయి ఆర్థిక అవకతవకలు, అవినీతి జరుగుతున్నట్టుగా వస్తున్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు, కర్నాటక నేషనల్ కో ఇన్ చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఓ వైపు కంపెనీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని సాకుగా చూపించి కార్మికులకు జీతాలు, వారికి రావాల్సిన బకాయిలను సమయానికి ఇచ్చేందుకు నిరాకరిస్తున్న సింగరేణి అధికారులు మరోవైపు రాజకీయ కార్యక్రమాలు, స్పాన్సర్‌షిప్‌లు, ఇతర అనవసరమైన ఖర్చుల కోసం నిధులను మళ్లిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉండటంపై ఆయన మండిపడ్డారు. అధికారుల ఈ ద్వంద్వ వైఖరి సింగరేణి సంస్థలో ప్రభుత్వ రాజకీయ జోక్యాన్ని స్పష్టంగా బహిర్గతం చేస్తుందని సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి చుట్టుపక్కల ప్రాంతాలతో సహా అనేక ప్రాంతాలలో మోసాలు, తీవ్ర అక్రమాలు, పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాక సింగరేణి సంస్థపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు కష్టాల్లోకి నెట్టబడుతున్నాయని, దీన్ని ప్రస్తుత ప్రభుత్వం "డబుల్-ఇంజన్ స్కామ్"గా వర్ణించిన ఆయన గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నుండి వారసత్వంగా వచ్చిన అవినీతి పద్ధతులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్థత, దుష్పరిపాలనను నిదర్శనమన్నారు. జోడిస్తోంది. బాధిత కార్మికులు, ఉద్యోగులు, స్థానిక జనాభా తరపున, 2014 నుండి ఇప్పటివరకు జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలు, నిర్ణయాలపై సెంట్రల్ విజిలెన్స్ కమిటీ విచారణతో పాటు సమగ్ర సిబిఐ దర్యాప్తును ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి లకు కోరుతు అధికారిక ప్రాతినిధ్యాన్ని సమర్పిస్తానన్నారు.

## ఓటీటీలోకి 'ధురంధర్'..

# స్ట్రీమింగ్ ఎప్పటి నుంచంటే



బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో సెన్సేషన్ సృష్టించిన రణ్‌వీర్ సింగ్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్' ఇప్పుడు డిజిటల్ సందడికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. గతేడాది డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామా రికార్డు కలెక్షన్లను సాధించింది.అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా హక్కులను రికార్డు ధరకు దక్కించుకోగా.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు బీ టౌన్ నుంచి వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతున్నట్లు తెలుస్తుంది. థియేటర్లలో కేవలం హిందీలో మాత్రమే విడుదలైన ఈ చిత్రం, ఓటీటీలో మాత్రం తెలుగు, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో కూడా అందుబాటులోకి రాబోతున్నట్లు సమాచారం. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్ 'రా' ఏజెంట్‌గా పవర్‌ఫుల్ నటనను కనబరచగా, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్స్ కీలక పాత్రల్లో మెరిశారు. పాకిస్థాన్‌లోని ప్రమాదకరమైన ల్యారీ ప్రాంతంలో సాగే అండర్ కవర్ ఆపరేషన్ నేపథ్యంలో ఈ సినిమా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ధురంధర్ 2' కూడా రూపొందుతోంది, అది మార్చి 19న థియేటర్లలో విడుదల కానుంది.




# ఇది మామూలు కథ కాదు!

ఒకరోజు జరిగిన అనుకోని సంఘటనతో ఆరుగురు వ్యక్తుల జీవితాల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయనే అంశాన్ని చర్చిస్తూ రూపొందించిన చిత్రం 'బా బా బ్లాక్ షీప్'. గుణి మంచికంటి దర్శకుడు. చిత్రాలయం స్టూడియోస్ పతాకంపై వేణు దోనెపూడి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ను హీరో శర్వానంద్ విడుదల చేశారు. 'చెప్పుకోవడానికి ఇది మామూలు కథ కాదు.అండపిండ బ్రహ్మాండాలను కూడా అల్లాడించే కథ' అనే డైలాగ్‌తో టీజర్ ఇంట్రెస్టింగ్‌గా మొదలైంది. ఓ బాక్స్, గన్ చుట్టూ ఆద్యంతం ఆసక్తికరంగా టీజర్ సాగింది. తుపాకీ కోసం మాఫియా డాన్ ఎందుకు వెతుకుతున్నాడనే విషయం సస్పెన్స్‌ను పంచింది.

న్యూఏజ్ క్రైమ్ కామెడీ చిత్రమిదని దర్శకుడు తెలిపారు. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ కార్తికేయ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: అజయ్ అబ్రహం జార్జ్, సంగీతం: స్టీఫెన్, ఆనంద్, దర్శకత్వం: గుణి మంచికంటి.

# టాలెంట్ ఉంటే..రంగుతో పనేంటి



'గల్ఫ్' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమై.. 'గద్దలకొండ గణేష్'లోని 'సూపర్ హిట్టు' పాటలో తన నాట్యంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది డింపుల్ హయాతి. టాలెంట్ ఉంటే రంగుతో పనేంటి అంటున్న ఈ టాలీవుడ్ బ్యూటీ తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో రవితేజతో జతకట్టింది. ఈ సందర్భంగా క్రేజీ బ్యూటీ పంచుకున్న కబుర్లివి.. పుట్టింది విజయవాడలో అయినా.. నా బాల్యమంతా హైదరాబాద్‌లోనే సాగింది. నా స్వశక్తితో పరిశ్రమలోకి వచ్చా. నా అసలు పేరు డింపుల్. మరీ చిన్నగా ఉందని సంఖ్యాశాస్త్రం ప్రకారం హయాతి అని అదనంగా జోడించా. సినిమాలంటే తెగ ఇష్టం. ఎంతలా అంటే చిన్నప్పటి నుంచి నేను హీరోయిన్ అని చెప్పుకొనేదాన్ని. పదహారో ఏటనే 'గల్ఫ్' చిత్రంతో పరిశ్రమలోకి అడుగుపెట్టా. కథానాయిక ఒక తెలుగమ్మాయి అని హద్దులు గీస్తుంటారు. వాటిని చెరిపేయడమే లక్ష్యంగా ప్రయాణం చేస్తున్నా. 'కిక్'లో రవితేజతో నటించే అవకాశం చేయి జారిపోయింది. అయినా కూడా అయనతో కలిసి గతంలో ఖిలాడీ, ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో నటించాననే సంతోషమైతే ఉంది. సినిమాలో నేను చేసిన బాలమణి క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. కొత్తగా ఉందని ఆడియెన్స్ మెచ్చుకుంటుండటం సంతోషాన్నిస్తున్నది. మా ఇంట్లో అందరూ నటులే. దాసరి నారాయణరావు నాకు తాత వరుస. మా తాతకు ఆయన కజిన్. మా నానమ్మ పేరు ప్రభ. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేశారు. ఎన్టీయార్‌తోనూ 'దానవీర శూరకర్ణ'లో నటించారు. కిక్ సినిమాలో ఆమె రవితేజకు తల్లి పాత్ర చేశారు. ఆ టైంలోనే నా ఫొటోను డైరెక్టర్ సురేందర్ రెడ్డికి చూపించడంతో ఇలియానా చెల్లి పాత్ర కోసం అడిగారు. అప్పుడు నేనింకా నాలుగో తరగతే చదువుతుండటంతో ఇప్పుడే సినిమాలేంటని ఇంట్లో వాళ్లు వద్దనేశారు. సరైన సినిమా కోసం చాలాకాలం ఎదురు చూశా. చిత్ర పరిశ్రమలో మనం వేసే ప్రతి అడుగూ పక్కాగా ఉండాల్సిందే కదా! 'గద్దలకొండ గణేష్'లో 'సూపర్‌హిట్టు..' పాట తరువాత అన్నీ అలాంటి అవకాశాలే తలుపుతట్టాయి. ప్రత్యేక గీతాలు వద్దనుకున్నా. నేను కలలుగన్న హీరోలతో తెరని పంచుకునే అవకాశం వచ్చినా ఓకే చెప్పలేదు. నేను డ్యాన్స్ మాత్రమే కాదు.. చక్కగా నటించగలను అని నిరూపించుకోవడానికి ప్రత్యేక గీతాలు చేయనని చెప్పా! నాకు రోజూ జిమ్ చేసే అలవాటు. షూటింగ్ ఎక్కడుంటే అక్కడికి దగ్గర్లోని జిమ్ సెంటర్‌కు వెళ్లి మరీ జాయిన్ అవుతాను. 'అత్‌రంగ్ రే' షూట్‌లో నాకో వింతైన అనుభవం ఎదురైంది. ఆ సినిమా షూటింగ్ ఓ మారుమూల గ్రామంలో జరిగినప్పుడు అక్కడ జిమ్ చేసుకునే సౌకర్యాలు ఏమీ లేవు. ధనుష్ ఈ విషయం తెలుసుకొని నా కోసం డంబుల్స్, వెయిట్స్ పంపించాడు. చాలామందికి ఎదురైనట్టుగానే నా జీవితంలోనూ మంచి, చెడు అనుభవాలు ఉన్నాయి. నా స్కిన్‌టోన్ కాస్త చామనఛాయ. ఈ గ్లామర్ ఫీల్డ్‌లో ఫెయిర్ స్కిన్, అందానికే అధిక ప్రాధాన్యం ఉంటుంది. గతంలో ఆడిషన్స్‌కు వెళ్లినప్పుడు నా స్కిన్ టోన్ గురించి నేరుగా కాకపోయినా, వెనకాల కామెంట్‌చేసేవాళ్లు. ఈ విషయంలో ఇప్పుడు కొంత మార్పు కనిపిస్తున్నది. ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వడం మొదలైంది.

# ప్రతి విరామానికి ఓ అర్థం



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ఎమోషనల్ డ్రామా నేపథ్యంతో రూపొందిన చిత్రం 'లాక్‌డౌన్'. ఏఆర్ జీవా దర్శకత్వం వహించారు. గతేడాది విడుదల కావాల్సిన ఈ సినిమాని తమిళనాడులోని పలు ప్రాంతాల్లో సంభవించిన తుపానుతో పాటు పలు కారణాలతో విడుదలను వాయిదా వేసింది నిర్మాణసంస్థ. ఎట్టకేలకు ఈ సినిమా కొత్త విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ సినిమా ఈ నెల 30 థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సామాజిక మాధ్యమాలలో 'ప్రతి విరామానికి ఓ అర్థం ఉంటుంది' అంటూ ఓ పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది. నాయికా ప్రాధాన్యంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ అనిత అనే పాత్రలో కనిపించనుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఎదురైన సమస్యలతో సతమతమవుతున్న ఓ యువతిగా ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌తో వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని రూపొందించినట్లు స్పష్టంచేసింది చిత్రబృందం.

# సరిపడే కథ వస్తే నేనూ.. శ్రీవిష్ణు కలిసి నటిస్తాం!



"విజయం విలువ నాకు బాగా తెలుసు. నిర్మాత అనిల్ సుంకర నాకు ఓ గొప్ప విజయాన్నిచ్చారు. తదుపరి ఆయనతో చేయబోయే సినిమాకి రూపాయి కూడా తీసుకోను. హీరో... నిర్మాత కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో మేం చూపిస్తాం" అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా నటించిన 'నారీ నారీ నడుమ మురారి' విజయోత్సవం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర సంయుక్తంగా నిర్మించారు. శర్వానంద్‌కు జోడీగా సంయుక్త, సాక్షి వైద్య నటించారు. ఈ విజయోత్సవానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శర్వానంద్ మాట్లాడుతూ "శ్రీవిష్ణు ఎంతో గొప్ప మనసుతో ఇందులో ఓ చిన్న పాత్రని చేశారు. సినిమానీ, స్నేహాన్ని నమ్మి ఒక హీరో చిన్న పాత్రలో నటించడం అనేది మామూలు విషయం కాదు. మా ఇద్దరికీ సరిపడే కథ వస్తే అనిల్ సుంకర నిర్మాణంలో కలిసి సినిమా చేస్తాం" అన్నారు. ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని, తదుపరి సినిమా ఇంతకంటే ఉత్తమంగా ఉండేలా చూస్తామన్నారు నిర్మాత అనిల్ సుంకర. ఈ కార్యక్రమంలో చిత్రబృందంతోపాటు, దర్శకులు త్రినాథరావు నక్కిన, వశిష్ఠ, నిర్మాత రాజేశ్ దండా తదితరులు పాల్గొన్నారు.



# జనాలతో నాకేం సంబంధం.?

అక్కినేని నాగచైతన్య ను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమైన శోభిత ధూళిపాళ్ల మళ్లీ వార్తల్లో నిలిచింది.పెళ్లి తర్వాత ఆమె నటించిన తొలి చిత్రం 'చీకటిలో' జనవరి 23 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. సురేష్ బాబు నిర్మాణంలో, శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈక్రమంలో.. తాజాగా, శోభిత ప్రమోషన్స్‌లో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన వ్యక్తిగత అభిప్రాయాలను, వృత్తిపరమైన నిర్ణయాలను పంచుకున్నారు.'పెళ్లైన తర్వాత వస్తున్న మొదటి సినిమా కదా.. జనాలు మిమ్మల్ని ఎలా రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారు?' అని యాంకర్ ప్రశ్నించగా, శోభిత చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చింది. "జనాలు ఏమనుకుంటారో అని ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే, నాకంటూ ఒక వ్యక్తిత్వం ఉండదు. వైజాగ్‌లో చదువుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు నాకు నచ్చిన పనులే చేస్తున్నాను. సినిమాల్లోకి వచ్చిన తర్వాత కూడా నా మనసుకి నచ్చిన పాత్రలనే ఎంచుకుంటున్నాను. నేను నమ్మిన ప్రాజెక్ట్‌ను ఎప్పుడూ నిజాయితీగా చేస్తాను. నేను చేసే పని వల్ల జనాలు మెచ్చుకుంటారా లేదా నొచ్చుకుంటారా అని నేను ఎప్పుడూ ఆలోచించను. ఒక నటిగా నాకు నచ్చిన పాత్రకు న్యాయం చేయడమే నా బాధ్యత" అని శోభిత చెప్పింది. సమాజం లేదా ప్రేక్షకుల అభిప్రాయాల కోసం తన నిర్ణయాలను మార్చుకోనని ఆమె చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి.

# ఉపాధిహామీ పై కాంగ్రెస్ అసత్య ప్రచారం

- అవినీతికి చెక్ పెట్టేందుకే విబి - గ్రాం - జి సంస్కరణలు
- డిజిటలైజేషన్ తో ఉపాధిహామీ లో పారదర్శకత
- విబి-గ్రామ్-జి చట్టం కరీంనగర్ జిల్లా కన్వీనర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి : కరివేద మహిపాల్ రెడ్డి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) వికసిత్ గ్రామాల ద్వారానే వికసిత్ భారత్ సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో విబి-గ్రామ్-జి చట్టం--2025 పై అవగాహన కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా విబి - గ్రామ్ - జి చట్టం కరీంనగర్ జిల్లా కన్వీనర్, భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంపై కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కూలీల పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచడమే కాకుండా వేతనాలు కూడా పెంచిందని, కూలీల జీతాలను నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకే డిజిటలైజేషన్, ఆధార్ సీడింగ్, జియో ట్యాగింగ్,ఎన్ఎంఎంఎస్ యాప్, డీబీటీ, సోషల్ ఆడిట్ వంటి సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి, మండల కన్వీనర్ బొంగాని అశోక్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సారంపల్లి రాజు, సీనియర్ నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి, మారం ఉపేందర్,రాజూరి కిరణ్, గంగాధర్ చారి,సుంకపాక ప్రభు, అమిరిశెట్టి గంగయ్య, స్వామికుమార్, బూత్ అధ్యక్షులు రజినీకాంత్, బుర్ర ప్రదీప్, రమేష్, రాచర్ల రాజేశం, బ్రహ్మ ప్రసాద్, నిఖిల్, తిరుపతి,ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగండ్ల హుడా లేఔట్‌లో తారు రోడ్డు పనుల పరిశీలించిన సత్యనారాయణ రావు



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేర్లింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా లేఔట్‌లో రాక్ గార్డెన్ నుంచి ఎస్‌బీఐ మెయిన్ రోడ్డు వరకు హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న తారు రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ముస్తాక్, ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, రాములు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ) గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్నూరు కాపు సంఘం 2026 డైరీ ఆవిష్కరణ

- సర్పంచులకు ఘన సన్మానం
- మున్నూరుకాపు సంఘం ఐక్యతతోనే రాజకీయంగా - సామాజికంగా బలోపేతం
- మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి : వారాల దేవయ్య






వేములవాడ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్‌లోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన 2026 డైరీని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పల్లంరాజు, మాజీ పీసీసీ అధ్యక్షులు కేశవరావు, కాంగ్రెస్ సీనియర్ నేతలు వి. హనుమంతరావు, వి. ప్రకాష్ పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ చైర్మన్లుగా మంగళారపు లక్ష్మణ్, ఈసంపల్లి వెంకన్న వ్యవహరించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా నూతన డైరీ ఆవిష్కరణ జరగగా, అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించారు.

### ముగింపులో వారాల దేవయ్య ప్రసంగం

కార్యక్రమం ముగింపులో రాష్ట్ర కార్యదర్శి వారాల దేవయ్య మాట్లాడుతూ, "మున్నూరు కాపు సంఘం ఐక్యతతో ముందుకు సాగితే రాజకీయ, సామాజికంగా మరింత బలోపేతం అవుతుంది. గ్రామస్థాయిలో ప్రజలకు సేవ చేసే సర్పంచులు సంఘానికి గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం" అని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని, వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఎల్లారిపేట మండలం గుండారం రాచర్ల గొల్లపల్లి గ్రామాలలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాలు నిర్వహించారు. రాచర్ల గొల్లపల్లి మార్కండేయ టెంపుల్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరుద్యోగులు నిరుపేదలు ఇతరదేశాలకు వలసలు పోకుండా నిరోదించడానికి స్థానికంగా ఉండి 100 రోజుల పని కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఏక్కడబడితే అక్కడ ఆడుతూపాడుతూ రెండు మూడు గంటలు పని చేసుకొనేవారమని వారానికోసారి డబ్బులు వచ్చేవని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి ప్రస్తుతం పేరు మార్చడమే కాకుండా ఈ పథకాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందని పని విధానాలను మార్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేద ప్రజలకు నిరుద్యోగులకు పని లభించకుండ చేసిందన్నారు. కాంట్రాక్టర్ లకు లాభం చేసేందుకే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి లు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరెడ్డి శెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్ , బాపురెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా, మాదాస్ బాబు నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ నారా గౌడు, బుగ్గ కృష్ణమూర్తి గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుదాకర్ గౌడ్, గంట బుచ్చాగౌడ్ , వంగ శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రేమ్, షకీల్, భూంరెడ్డి , లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాగౌడ్, బాల్ చందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు, సమావేశానికి వచ్చిన ఉపాధి హామీ కూలీలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.

### మొట్టమొదటిసారిగా జిల్లా అధ్యక్షుని రాక ఘన స్వాగతం పలికిన నాయకులు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ నియామకం అయిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి రాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి నంది కిషన్ శాలువాలు కప్పి ఘనస్వాగతం పలికారు.

## ఘనంగా గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

- శాంతిభద్రతల పరిరక్షణలో అనిల్ కుమార్ పాత్ర ఆదర్శప్రాయం
- స్నేహపూర్వక పోలీస్ అధికారి అనిల్ కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు - అతిథులు





గంభీరావుపేట (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ పోరండ్ల అనిల్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఆయన అధికారిక నివాసంలో బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ, పోరండ్ల అనిల్ కుమార్ విధి నిర్వహణలో నిబద్ధత,ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించే తీరు అభినందనీయమని, గంభీరావుపేట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన సేవలు మరింత ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించే అధికారిగా ఆయనకు మంచి పేరు ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ సాయిబాలాజీ హోమ్స్ చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) కూచిపూడి అనేది భారతీయ నృత్య కళా రూపాలలో ఒక అద్భుతమైన శాస్త్రీయ శైలి, ఇది భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలలో ఒక ప్రత్యేక స్థానాన్ని అపాదించుకుంది . నృత్యంలో తిర్మణం, జతులు, శబ్దాల నృత్యం, పాట కోసం ముద్రలతో నటన యొక్క నాట్యం




ఉంటుంది. కూచిపూడి నృత్యంలో శ్రీ సృజన రంజని నృత్య కళాశాల అనిల్ కుమార్ వద్ద శిక్షణ పొందిన శ్రీ సాయి బాలాజీ హోమ్స్ కాలనీకి చెందిన చిన్నారులచే గత శనివారం నాడు శ్రీశైల మహా క్షేత్రంలో వసుదైక కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ధర్మపదం కళావేదికపై అశేష భక్త మహాశయుల మధ్య ఘనంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుందని ప్రముఖ వేధ పండితులు శ్రీ రాం శర్మ తెలిపారు. ఈ నృత్య ప్రదర్శన అనంతరం కార్యక్రమ నిర్వాహకులు చిన్నారులను జ్ఞాపికలతో ఘనంగా? సత్కరించారించి అభినందించారని శర్మ తెలిపారు.

# పర్యావరణానికి శాపంగా మారిన
# కోనో కార్పస్ చెట్లు

- స్పీకర్ అసెంబ్లీలో చెప్పిన ఇప్పటివరకు తొలగించని ప్రభుత్వం
- ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వానికి బాధ్యత లేదా.?
- పర్యావరణానికి, ప్రజలకు నష్టమని తెలిసినా నిర్లక్ష్యం ఎందుకు.?
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా విస్తరిస్తున్న ప్రమాదకర వృక్షాలు





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఒకప్పుడు హరితహారం పేరుతో నాటిన చెట్లే నేడు ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి శాపంగా మారితే దానికి బాధ్యత ఎవరిది.?
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విచ్చలవిడిగా నాటిన కోనో కార్పస్ చెట్లు నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలకు కారణమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఆక్సిజన్ ఇస్తాయా.? లేక విషాన్ని పంచుతాయా.?

కోనో కార్పస్ చెట్లు వేగంగా పెరుగుతాయనే కారణంతో రోడ్ల పక్కన, కాలనీల్లో, రియల్ ఎస్టేట్ వెంచర్లలో, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఎక్కడపడితే అక్కడ పెద్ద ఎత్తున నాటారు. విదేశాలలో ఈ మొక్కను పూర్తిగా బ్యాండ్ చేశారని కానీ తెలంగాణలో విచ్చలవిడిగా నాటడం విస్మయాన్ని కలిగిస్తుంది. పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్న హార్టికల్చర్ ఫారెస్ట్ అధికారులు వాటిని నాటడం విడ్డూరంగా మారింది. దానితో నిపుణుల హెచ్చరికలను పూర్తిగా విస్మరించారు.

### కార్బన్ డైయాక్సైడ్ విడుదల చేస్తాయని హెచ్చరికలు

కోనో కార్పస్ చెట్లు సాధారణ చెట్లతో పోలిస్తే ఆక్సిజన్ విడుదల చాలా తక్కువ రాత్రి వేళ కార్బన్ డయాక్సైడ్ ఎక్కువ విడుదల చేస్తాయని, ఆకుల నుంచి వచ్చే సూక్ష్మ కణాలు శ్వాసకోశ వ్యాధులకు కారణం అవుతున్నాయని చివరికి ఈ చెట్లపై పక్షులు కూడా వాలయి అంటే ఎంత భయంకరమైన చెట్లు అర్థం చేసుకోవచ్చు. ఈ చెట్ల వలన ప్రజలకు ఎంతో నష్టం ఉందని అర్థమవుతుంది కానీ వాటిని తొలగించాలని పాలకులకు అర్థం కాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

### పోల్యూషన్‌పై పోల్యూషన్..

హైదరాబాద్ ప్రజలపై తీవ్రమైన పొల్యూషన్ భారము పెరుగుతోంది.ఇప్పటికే వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం పరిశ్రమల కాలుష్యం నిర్మాణ ధూళిఇవన్నీ కలిసి హైదరాబాద్ వాయు కాలుష్యాన్ని ప్రమాద స్థాయికి తీసుకెళ్తున్నాయి.ఈ పరిస్థితిలో కోనో కార్పస్ చెట్లు పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. ఆస్థమా, అలర్జీలు, ఊపిరితిత్తుల సమస్యలు పిల్లలు,వృద్ధుల్లో పెరుగుతున్నాయని వైద్యుల హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

### ప్రజల ఆవేదన ప్రభుత్వానికి వినిపించడంలేదా.?

ప్రజలు, పర్యావరణ వేత్తలు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినతొలగింపుపై స్పష్టమైన విధానం లేదు. ప్రజల శ్రేయస్సును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని, ప్రభుత్వానికిప్రత్యామ్నాయ చెట్లపై అవగాహన లేదా.? ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా కొరబడిందని అందుకోసమే హార్టికల్చర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ల మధ్య అవగాహన లేక ఎక్కడ పడితే అక్కడ ఈ చెట్లు పెట్టడం ఆనవాయితీగా మారింది. దీనితో ప్రభుత్వ నిర్లక్ష్యం భవిష్యత్ తరాలకు శాపంగా మారుతోంది అనే ఆవేదన ప్రజల్లో వెల్లువెత్తుతోంది.

### పర్యావరణ నిపుణుల హెచ్చరికలు..

కోనో కార్పస్ చెట్లను తొలగించడానికి ప్రభుత్వం ఇంక ఆలస్యం చేస్తే పెద్ద అనర్థమే జరుగుతుందనిపర్యావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.కోనో కార్పస్ చెట్లను వెంటనే దశలవారీగా తొలగించాలని స్థానిక వాతావరణానికి అనుకూలమైన నిమ్మ, రావి, వేప, జామి, అశోక, మేడి, మర్రి వంటి చెట్లను నాటాలి పట్టణ ప్రణాళికలో అధికారులకు పాలకులకు శాస్త్రీయంగా వాటి లాభాలను తెలుసుకొని పర్యావరణవేత్తలు సూచనలు తీసుకొని పొల్యూషన్ అర్థం చేసే చెట్లను భారీగా నాటాలని సూచిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మేల్కొనకపోతేనేటి నిర్లక్ష్యం, రేపటి ప్రజల అనారోగ్యం కు బాధ్యత వహించవలసి వస్తుందని ప్రజలకు వైద్య ఖర్చుల భారం తీవ్రంగా పెరుగుతోందని హెచ్చరిస్తున్నారు. అసెంబ్లీలో స్పీకర్ కోన కార్పస్ చెట్టను తొలగించాలని దానివల్ల పర్యావరణానికి ప్రజలకు తీవ్ర ముప్పు కలిగిస్తుందని హెచ్చరించిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని తొలగించకపోవడం చూస్తుంటే ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
కోనో కార్పస్ చెట్లపై తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే చివరికి నివసించలేని నగరముగా హైదరాబాద్ మారుతుందని, తెలంగాణలో పర్యావరణ సంక్షోభం తప్పదని

### ప్రభుత్వం ఇప్పటికైన స్పందిస్తుందా.?

లేదా రాబోయే తరాల ప్రజలు మూల్యం చెల్లించాల్సిందేనా.? రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తెలపాలి.

# సింగరేణి అవినీతి, అక్రమాలపై
# సీబీఐ విచారణచేయాలి

**2014 నుండి నేటి వరకు సమగ్ర విచారణ జరగాలి**

**మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు, కర్నాటక నేషనల్ కో-ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం సింగరేణి సంస్థలో భారీ స్థాయి ఆర్థిక అవకతవకలు, అవినీతి జరుగుతున్నట్టుగా వస్తున్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు, కర్నాటక నేషనల్ కో ఇన్ చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఓ వైపు కంపెనీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని సాకుగా చూపించి కార్మికులకు జీతాలు, వారికి రావాల్సిన బకాయిలను సమయానికి ఇచ్చేందుకు నిరాకరిస్తున్న సింగరేణి అధికారులు మరోవైపు రాజకీయ కార్యక్రమాలు, స్పాన్సర్?షిప్?లు, ఇతర అనవసరమైన ఖర్చుల కోసం నిధులను మళ్లిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉండటంపై ఆయన మండిపడ్డారు. అధికారుల ఈ ద్వంద్వ వైఖరి సింగరేణి సంస్థలో ప్రభుత్వ రాజకీయ జోక్యాన్ని స్పష్టంగా బహిర్గతం చేస్తుందని సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి చుట్టుపక్కల ప్రాంతాలతో సహా అనేక ప్రాంతాలలో మోసాలు, తీవ్ర అక్రమాలు, పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాక సింగరేణి సంస్థపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు కష్టాల్లోకి నెట్టబడుతున్నాయని, దీన్ని ప్రస్తుత ప్రభుత్వం "డబుల్-ఇంజన్ స్కామ్"గా వర్ణించిన ఆయన గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నుండి వారసత్వంగా వచ్చిన అవినీతి పద్ధతులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్థత, దుష్పరిపాలనను నిదర్శనమన్నారు. జోడిస్తోంది. బాధిత కార్మికులు, ఉద్యోగులు, స్థానిక జనాభా తరపున, 2014 నుండి ఇప్పటివరకు జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలు, నిర్ణయాలపై సెంట్రల్ విజిలెన్స్ కమిటీ విచారణతో పాటు సమగ్ర సిబిఐ దర్యాప్తును ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి లకు కోరుతు అధికారిక ప్రాతినిధ్యాన్ని సమర్పిస్తానన్నారు.

# కన్నీళ్లకే కన్నీళ్లు వచ్చే అరుదైన ఘటన

**చిరుత పులి దాడిలో లేగ దూడ మృతి**

**లేగదూడ కళేబారం వద్ద కంటనీరు పెట్టిన తల్లి ఆవు**




సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) ఈ సృష్టిలో తల్లి ప్రేమకు మించింది ఏదీ లేదు. తమ పిల్లల కోసం దేనికైనా సిద్ధపడుతుంది తల్లి. అది మనుషులైనా. జంతువులైనా అమ్మ అమ్మే. ఆమె ప్రేమకు ఏదీ సాటి రాదు. చివరకు దైవం కూడా సరితూగది. అమ్మ తర్వాతే తల్లి ప్రేమకు అద్దంపట్టే ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నాపల్లి మండలం లో ఎర్రగుట్ట తండాలో చోటుచేసుకుంది. ఆ ఘటనతో మనుషులకే కాదు జంతువులకూ పేగుబంధం ఉంటుందనే అభిప్రాయం మరోసారి రుజువైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల పరిధిలోని ఎర్రగడ్డ తండాలో ఓ చిరుత పులి దాడిలో లైగ దూడ మృతి చెందింది. చనిపోయిన తన పిల్లను చూసిన తల్లి ఆవు పడిన బాధ అంతా ఇంతా కాదు. మృతి చెందిన తన పిల్ల చుట్టూ తిరుగుతూ గంటలకొద్దీ మౌనం రోదించిన తీరు పలువురిని కలచివేసింది. మృతి చెందిన లేగ దూడను చూస్తూ అక్కడే పడిగాపులు పడింది. తన బిడ్డ కోసం ఆ తల్లి ఆవు పడిన ఆవేదన పలువురిని కలిచివేసింది. ఈ ఘటనలో తల్లి గోమాత తన బిడ్డను విడిచిపెట్టలేక కంటతడి పెడుతున్న తీరు అక్కడ ఉన్న వారినందరిని కలచివేసింది. అడవిలో చోటు చేసుకున్న ఈ ఘటన మాతృత్వం విలువను మరోసారి గుర్తు చేసింది. ఈ చిత్రం ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది.

## పద్మశ్రీ పురస్కారాలు రాబోయే తరాలకు
# గొప్ప స్ఫూర్తినిస్తాయి

**- విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గానూ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాల్లో తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు లభించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సముచిత స్థానం దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి భిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి గడ్డమానుగు, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్, కుమారస్వామి తంగరాజ్?లకు; వైద్య రంగంలో డాక్టర్ గూడూరు వెంకట్ రావు, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డిలకు, కళల విభాగంలో కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మశ్రీలు దక్కాయని గుర్తుచేశారు. పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రామారెడ్డికి మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడం ఆయన నిస్వార్థ సేవకు దక్కిన నిజమైన గౌరవమని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో నిశ్శబ్దంగా సమాజం కోసం పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తులకు దక్కిన గౌరవంగానే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిభావంతులు తమ తమ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాకు ఆడాలనే ఉంది...

**కానీ మా ప్రభుత్వం వద్దన్నది: బంగ్లా క్రికెట్ బోర్డు**

- టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ను తొలగించిన ఐసీసీ
- భారత్‌లో భద్రతా కారణాలతో అనుమతి నిరాకరించిన బంగ్లా ప్రభుత్వం
- ఆడాలని ఉన్నా ప్రభుత్వ నిర్ణయమే ముఖ్యమన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు
- వేదిక మార్చేందుకు ఐసీసీ నిరాకరణ, బంగ్లా స్థానంలో టోర్నీలోకి స్కాట్లాండ్
- ఈ వివాదం వెనుక ఐపీఎల్ గొడవ ఉన్నట్లు ప్రచారం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) "టీ20 ప్రపంచ కప్‌లో ఆడాలని మాకు బలంగా ఉంది, కానీ మా ప్రభుత్వం అందుకు అనుమతించలేదు" అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) వెల్లడించింది. 2026 టీ20 ప్రపంచ కప్?లో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు వారి సొంత ప్రభుత్వమే అడ్డు చెప్పింది. భారత్‌లో భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును పంపేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఈ మెగా టోర్నీ నుంచి ఆ జట్టు తప్పుకోవాల్సి వచ్చింది.ఈ వివాదంపై బీసీబీ డైరెక్టర్ అబ్దుర్ రజ్జాక్ మాట్లాడుతూ, "మేము ఎప్పుడూ ఆడాలనే కోరుకున్నాం, కానీ ఇది ప్రభుత్వ నిర్ణయం. ప్రభుత్వం ఏది చెబితే అదే చేయాలి. ఏ విదేశీ పర్యటనకైనా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి" అని తెలిపారు. తమ జట్టు మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీని పలుమార్లు అభ్యర్థించామని బీసీబీ మీడియా కమిటీ ఛైర్మన్ అమ్జద్ హుస్సేన్ వివరించారు. ఐసీసీ ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో చర్చించినా ఫలితం లేకపోయింది. టోర్నమెంట్ సమగ్రత దృష్ట్యా షెడ్యూల్?ను మార్చలేమని ఐసీసీ స్పష్టం చేసింది.దీంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం నిర్వహించి, భారత్?లో ఆడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఐసీసీ 24 గంటల గడువు విధించినా, బంగ్లా బోర్డు ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చలేకపోయింది. భారత్‌లో తమ ఆటగాళ్లు, అధికారులు, మీడియా సిబ్బందితో సహా ఎవరికీ భద్రత లేదని బంగ్లా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, స్వతంత్ర భద్రతా సమీక్ష నిర్వహించిన ఐసీసీ, ఎలాంటి ముప్పు లేదని తేల్చినట్లు పేర్కొంది.చివరికి, జనవరి 24న బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకుంటున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఈ మొత్తం వివాదం వెనుక, ఐపీఎల్‌లో బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కేకేఆర్ నుంచి బీసీసీఐ విడుదల చేయించడం వంటి పరిణామాలు ఉన్నాయని తెలుస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588